

పెరిగిన ఎంపీటీసీ స్థానం

లింగాపూర్, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి): లింగాపూర్ మండలంలో ఒక ఎంపీటీసీ స్థానం పెరిగింది. ప్రతి మండలానికి కనీసం ఐదు ఎంపీటీసీ స్థానాలు ఉండేవిధంగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. లింగాపూర్ మండలంలో ఇంతకు ముందు నాలుగు ఉన్నాయి. ఎల్లాపట్టార్ (జనాభా 3,037), మామిడిపల్లి (జనాభా 3,603), చోర్‌పల్లి (జనాభా 2,471), లింగాపూర్ (జనాభా 2,110) ఉన్నాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం అత్యధిక జనాభా ఉన్న మామిడిపల్లి ఎంపీటీసీ స్థానం నుంచి కొన్ని గ్రామాలను తొలగించి కంచనపల్లి కి కొత్తగా చేశామని అధికారులు తెలిపారు. మామిడిపల్లి ఎంపీటీసీ స్థానంలో మామిడిపల్లి, పిక్లాతండాను ఉంచారు. కంచన్‌పల్లిలో కంచన్‌పల్లి, కొత్తపల్లిని కలిపి ఒక ఎంపీటీసీ స్థానంగా గుర్తిస్తూ సోమవారం ఎంపీడీవో కార్యాలయ నోటీస్ బోర్డుపై పెట్టారు.

సమస్యలు పరిష్కరించాలి

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి): ఆసిఫాబాద్ డిపోలో టిమ్ డ్రైవర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేని పక్షంలో ఈ నెల 11 నుంచి విధులను బహిష్కరించి ఆందోళన చేస్తామని ఏఐటీయూసీ నాయకులు ఉపేందర్ అన్నారు. సోమవారం సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రేకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో డ్రైవర్లు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

చింతలమానేపల్లి, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి): కోనేరు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను సోమవారం నాయకులు ప్రారంభించారు. యువత క్రీడలపై దృష్టి సారించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువతలో క్రీడా నైపుణ్యం వెలికి తీయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు శ్రీదేవి వెంకన్న, నాజీం హుస్సేన్, రాఘవరెడ్డి, నారాయణ, సోమయ్య, పోచయ్య, మహ్మద్ ముంజంఅలీ, గోవిందరావు, విలాస్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం సన్నాలకు 500 బోనస్ ప్రకటించడంతో ఆనందించిన రైతులకు నిరాశే మిగులుతోంది. ప్రభుత్వం ఖాతాల్లో డబ్బులు జమ చేయడంలో అలసత్వం వహిస్తుండడంతో అన్నదాతలు ఆగమవుతున్నారు. కొనుగోలు కేంద్రాలు మూసివేసి 20 రోజులు గడిచినా డబ్బులు పడలేదని రైతులు ఆవేదనకు గురవుతున్నారు.

సన్న రకం వడ్లకు బోనస్ ఏదీ?



- ఆందోళనలో అన్నదాతలు
- కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న రైతులు
- 50 వేల ఎకరాల్లో సన్నాల సాగు

దహెగాం, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం సన్నరకం ధాన్యానికి 500 రూపాయలు బోనస్ ప్రకటించడంతో సంతోష పడ్డ రైతులకు ఎదురు చూపులు తప్పడం లేదు. ఆరు గాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వానికి విక్రయించి కొనుగోలు కేంద్రాలకు జనవరి 12 తేదీన మూసి వేసినా బోనస్ కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. బోనస్ ఎప్పుడు పడుతుందోనని, ఇటు బ్యాంకుల చుట్టు, పీఏసీఎస్ కార్యాలయం చుట్టు రైతులు తిరుగుతున్నారు.

55 వేల ఎకరాల్లో..

జిల్లాలో 15 మండలాల్లో ప్రాజెక్టు చెరువులు, కుంటలు, బోర్ల కింద 55 వేల ఎకరాల్లో వరి పంట సాగు వేశారు. ఇందులో 50 వేల ఎకరాల్లో సన్నరకం ధాన్యాన్ని రైతులు సాగు చేశారు. ధాన్యం సేకరించడానికి 34 కొనుగోలు కేంద్రాలలో 57 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. సన్నరకం ధాన్యం 9875.610 మెట్రిక్ టన్నులు, దొడ్డు రకం 833.320 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించారు. ప్రభుత్వం గ్రేడ్ -ఎ క్వింటాలు ధాన్యం 2,320, గ్రేడ్-బి క్వింటాలు ధాన్యం ధర 2,300 రూపాయలు చెల్లిస్తూ కొనుగోలు చేశారు. సన్నరకం ధాన్యానికి ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ప్రకించింది.

వ్యాపారుల మొగ్గు సన్నాలకే..

తేమ శాతం, తాలు పేరుతో రైతులను ఇబ్బంది పెట్టకుండా రైతుల కల్లల వద్దనే వెళ్లి సన్నరకం ధాన్యాన్ని వ్యాపారులు కొనుగోలు చేశారు. సన్నరకం పచ్చివడ్లు క్వింటాలుకు 2,400 రూపాయలు చెల్లించి కొనుగోలు చేశారు. ఆరబెట్టిన ధాన్యం క్వింటాలుకు 2.750 చెల్లించి వ్యాపారులు, స్థానిక మిల్లర్లు తీసుకున్నారు. కాగా 65 శాతం సన్నాలు ప్రైవేటుకు తరలి పోయాయి. రైతులు ధ్యాం విక్రయించగానే పీఏసీఎస్ నిర్వహకులు రైతుల వద్ద సంబందిత ధ్రువీకరణ పత్రాలు తీసుకుని కంప్యూటర్‌లో నమోదు చేసి జిల్లా పౌర సఫరాల కార్యాలయానికి పంపిస్తారు.

జిల్లాలో 15 మండలాల్లో 1460 మంది రైతులు సన్నరకం ధాన్యం ప్రభుత్వానికి విక్రయించారు. 4,93,90,400 రూపాయల బోనస్ రైతుల ఖాతాల్లో పడాల్సి ఉంది. ప్రస్తుతం 131 మంది రైతులకు 42,55,6400 రూపాయల మేర రైతుల ఖాతాల్లో జమ అయ్యాయి. మరో 825 మంది రైతుల జాబితా ప్రభుత్వానికి అధికారులు పంపించారు. ఇప్పటికి వారి ఖాతాల్లో డబ్బులు జమకాలేదని చెబుతున్నారు. మరో 504 మంది రైతులు అప్రూవల్ కోసం వేచి చూస్తున్నారు. జాబితాలోని ఖాతాల్లో సన్నాల బోనస్ జమ అయితే, రైతుల సంఖ్య, బకాయి సొమ్ము మారనుంది.

సన్నాల బోనస్ కోసం చూస్తున్నాం..

రౌతు భాగ్యలక్ష్మి, రైతు, కుంచవెల్లి



సన్న రకాల ధాన్యం బోనస్ ఎప్పుడు పడుతుందో అని ఎదురు చూస్తున్నాం. నాలుగు ఎకరాల్లో సన్నరకం వడ్లు సాగు చేసి పండించి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించారు. క్వింటాలుకు 2,320 చొప్పున బ్యాంకు ఖాతాల్లో పడ్డాయి. బోనస్ పడలేదు. ధాన్యం అమ్మి నెల రోజులు కావస్తోంది.

120 క్వింటాళ్ల ధాన్యం..

పొన్న వెంకన్న, రైతు, హత్తిని



ఏడు ఎకరాల్లో సన్నరకం ధాన్యం సాగు చేసి 120 క్వింటాళ్ల ధాన్యం పండించి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకున్నాం. బోనస్ ఇంత వరకు రాలేదు. నెల దాటి పోయింది ఇబ్బంది పడుతున్నాం. పీఏసీఎస్ కార్యాలయం చుట్టు తిరుగుతూనే ఉన్నాం. ప్రభుత్వం కనికరించి బోనస్ పడేలా చర్యలు తీసుకోవాలి.



వంటలను పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

భోజనంలో మెనూ పాటించాలి

- కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 3(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. ఆసిఫాబాద్ మండలం బాబాపూర్ గ్రామంలోని మహాత్మాజ్యోతి బాపూలే బాలికల గురుకుల విద్యాలయాన్ని సోమవారం కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంటశాల, మధ్యాహ్న భోజనం, స్టోర్ రూంలోని సరుకులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. కాలం చెల్లిన సరుకులు ఉపయోగించకూడదని సూచించారు. తొమ్మిదో తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులకు గణితంపై పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రత్నాబాయి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గోలేటి నుంచి పోరుయాత్ర ప్రారంభం



పోరుయాత్రలో పాల్గొన్న డిపెండెంట్స్ ఉద్యోగ బాధితులు

రెబ్బెన, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి): మా ఉద్యోగాలు మాకు ఇవ్వాలని కోరుతూ డిపెండెంట్స్ ఉద్యోగ బాధితులు చేపట్టిన పోరుయాత్ర సోమవారం గోలేటి నుంచి కొత్తగూడెం వరకు ప్రారంభమైంది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సింగరేణిలో నెలకొన్న సమస్యలు ఇంత వరకు పరిష్కరించటం లేదన్నారు. సింగరేణిలో కారుణ్య నియామకములో డిపెండెట్స్ ఉద్యోగ బాదితులకు వెంటనే ఉద్యోగాలివ్వాలని ఈ యాత్ర చేపడుతున్నట్టు చెప్పారు. గోలేటి, బెల్లంపల్లి, మందమర్రి మీదుగా రామగుండం, భూపాలపల్లి, మణుగురు, సత్తుపల్లి, కొత్తగూడెం మీదుగా ఈ యాత్ర కొనసాగుతుందన్నారు. సమావేశంలో నాయకులు తిరుమల శ్రీనివాస్, లక్క శ్రావణ్, రామిండ్ల సందీప్, ఇంజపెల్లి, ఓం ప్రకాష్, దుమ్మటి రాజు, జిల్లాల శ్రావణ్, సతీష్, మాచర్ల నవీన్, సునీల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పశువులను అక్రమంగా తరలిస్తే చర్యలు



పశువులకు చికిత్స చేయిస్తున్న ఏఎస్పీ చిత్తరంజన్

వాంకిడి, ఫిబ్రవరి 3(ఆంధ్రజ్యోతి): పశువులను అక్రమంగా రవాణా చేస్తే చర్యలు తీసుకుంటామని ఏఎస్పీ చిత్తరంజన్ అన్నారు. వాంకిడి మండలంలోని సరిహద్దు గ్రామాల్లో పశువుల అక్రమ స్థావరాలపై ఏఎస్పీ చిత్తరంజన్ సోమవారం దాడులు నిర్వహించారు. మండల సరిహద్దులోని గోయ గాం, చిచ్చుపల్లి గ్రామ శివారులో వందకు పైగా పశువులు అక్రమంగా తరలించేందుకు సిద్ధంగా ఉన్నట్లు వచ్చిన సమాచారం మేరకు ఏఎస్పీ చిత్తరంజన్ ద్విచక్ర వాహనంపై అక్రమ పశువుల స్థావరాల వద్దకు చేరుకుని పరిశీలించారు. ఏఎస్పీ వస్తున్నట్లు సమాచారం అందుకుతున్న అక్రమా ర్కులు కట్టి ఉంచిన పశువులను సమీపంలోని పంట పొలాల్లో వదిలి వేసినట్లు తెలియడంతో సిబ్బందితో కలిసి మూడు చోట్ల దాడులు శారు. దీంతో సుమారు 100 వరకు పశువులను స్వాధీన పర్చుకున్నారు. గాయపడిన పశువులకు స్థానిక పశువైద్య సిబ్బందితో వైద్యం చేయించారు. పలువురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మూగజీవాలను వాహనాల్లో కుక్కి అక్రమ రవాణా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏఎస్పీ హెచ్చరించారు. అక్రమంగా పశువులను రవాణా చేస్తూ రెండు సార్లు పట్టుబడిన వ్యక్తులపై పీడీ యాక్టు కేసులు నమోదు చేయాలని ఎస్సై ప్రశాంత్‌ను ఆదేశించారు. పట్టుకున్న పశువులను కాగజ్‌నగర్ గోశాలకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని ఎస్సైకి సూచించారు.

ఘనంగా వసంత పంచమి



సిర్పూర్(టి)లో అక్షరాభ్యాసం చేయిస్తున్న అర్చకుడు

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 3(ఆంధ్రజ్యోతి): ఆసిఫాబాద్ పట్టణంలోని సోమవారం వసంత పంచమి వేడుకలను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేస్లాపూర్ ఆంజనేయ స్వామి ఆలయంలో అర్చకులు శిరీష్ శర్మ ఆధ్వర్యంలో అక్షరాభ్యాసం నిర్వహించారు.

కాగజ్‌నగర్, (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పలు ఆలయా ల్లో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక శిశుమందిర్ ద్వారకనగర్ పాఠశాలలో వేద బ్రాహ్మణుల చేత అక్షర శ్రీకారం చేయించారు. .

రెబ్బెన, (ఆంధ్రజ్యోతి): ఇందిరానగర్‌లోని శ్రీ కనకదుర్గాదేవి స్వయంభూ శ్రీ మహంకాళి దేవస్థానంలో అక్షరాభ్యాస కార్యక్రమాన్ని చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు.

సిర్పూర్(టి), (ఆంధ్రజ్యోతి): బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు.

బెజ్జూరు,(ఆంధ్రజ్యోతి): చిన్న సిద్దాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వప్న, తదితరులు పాల్గొన్నారు.



కేస్లాపూర్ ఆలయంలో..



కాగజ్‌నగర్‌లో అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు

కుష్ఠు వ్యాధి నిర్మూలనపై అవగాహన

వాంకిడి, ఫిబ్రవరి 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని బంబార గ్రామంలో గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో కుష్ఠు వ్యాధిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెచ్ఈఓ రవిదాస్ వ్యాధి లక్షణాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రాంచందర్, సునంద, తదితరులు పాల్గొన్నారు.

బెజ్జూరు, (ఆంధ్రజ్యోతి): బెజ్జూరు మండలం ఎల్కపల్లి గ్రామంలో సోమవారం లెప్రసీ కౌన్సిలర్ రాజేందర్ కుష్ఠు వ్యాధి నిర్మూలనపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాధిని లెప్రసీని ఎండీటీ ద్వారా నివారించవచ్చని చెప్పారు. మైక్రో బ్యాక్టీరియా లిప్రి అనే సూక్ష్మక్రీముల ద్వారా సంక్రమించే వ్యాధి లెప్రసీ అన్నారు. ఈ నెల 13 వరకు కుష్ఠు వ్యాధిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ కమల, ఏఎన్ఎం మేఘన తదితరులు పాల్గొన్నారు.

కార్యదర్శికి సన్మానం

చింతలమానేపల్లి, ఫిబ్రవరి 3(ఆంధ్రజ్యోతి): బాబాసాగర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి శంకర్‌ను ఎస్ఆర్ఎస్ యూత్ సొసైటీ అధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం సన్మానించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ కార్యదర్శిగా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడంతో గ్రామస్తులు, నాయకులు సన్మానించారు. కార్యక్ర మంలో యూత్ అధ్యక్షుడు శ్రీనివాస్, క్రాష్, సంతోష్, అశోక్, శేఖర్, నానయ్య పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె



మెడికల్ అధికారికి వినతిపత్రం అందజేస్తున్న ఏఐటీయూసీ నాయకులు

రెబ్బెన, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి): రెండో ఏఎన్ఎం సమస్యలు పరిష్కరించకుంటనే ఈ నెల 17 నుంచి నిరవధిక సమ్మె చేపడుతామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ అన్నారు. సమస్యలు పరిష్కరించాలని సోమవారం మెడికల్ అధికారి సుజీత్‌కు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బోగే ఉపేందర్ మాట్లాడుతూ రెం డో ఏఎన్ఎం పోస్టులను వెంటనే పెంచాలన్నారు. పెండింగ్ సమస్యలు పరిష్కరించడం లేదని చెప్పారు. పీఆర్సీని వెంటనే అమలు పర్చాలన్నారు. ఇప్పటికే అధికారులకు వినతి పత్రాలు సమర్పించినట్టు తెలిపారు. ఈ నెల 6న డీఎంహెచ్‌వోకు కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం ఉంటుందన్నారు. సమస్య పరిష్కరించకుంటే నిరవధిక సమ్మె చేపడుతామని చెప్పారు. ఇప్పటికైనా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రెండో ఏఎన్ఎం యూనియ్ జిల్లా జాయింట్ కార్యదర్శి ప్రమీల, ఏఎన్ఎంలు వనతి, తులసి, సునిత తదితరులు పాల్గొన్నారు.

పార్టీ పటిష్టానికి పాటుపడుతాం



బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీశైలం ముదిరాజ్‌ను సన్మానిస్తున్న నాయకులు

కాగజ్‌నగర్, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో పార్టీ పటిష్టానికి పాటుపడుతామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీశైలం ముదిరాజ్ అన్నారు. జిల్లా అధ్యక్షుడిగా ఎంపికవడంతో స్థానిక నాయకులు సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీజేపీ నాయకులు జిల్లా అధ్యక్షుడిని శాలువాలతో సన్మానించారు. ఆయన మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకం పెట్టి కీలక పోస్టు కట్టబెట్టిన రాష్ట్ర నాయకులకు, ఆదిలాబాద్ ఎంపీ గెడెం నగేష్, ఎమ్మెల్యే డాక్టర్ హరీష్‌బాబు, మాజీ అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. సమావేశంలో అసెంబ్లీ కన్వీనర్ వీర భద్రచారి, పట్టణ అధ్యక్షుడు ఆర్మీ శివ, చిప్పకుర్తి శ్రీనివాస్, దెబ్బటి శ్రీనివాస్, శ్రీదేవి, అశోక్ పాల్గొన్నారు.

లక్ష డప్పులు, వేయి గొంతుకల పోస్టర్ల ఆవిష్కరణ

కాగజ్‌నగర్, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లో 7వతేదీన నిర్వహించే లక్ష డప్పులు, వేయి గొంతుకల కార్యక్రమ పోస్టర్లను సోమవారం కాగజ్‌నగర్‌లో ఎమ్మార్పీఎస్ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యకుడు జల్లంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ ఇచ్చిన పిలుపు మేరకు మాదిగలు పెద్ద సంఖ్యలో తరలి రావాలని కోరారు. మాదిగల ఐక్యం కార్యక్రమం ద్వారా చాటాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. కార్యక్రమంలో నాయకులు సునీల్, ఎల్లేష్, నర్సయ్య, శ్రీనివాస్, అశోక్, బ్రమ్మయ్య, నక్క మనోహర్, ప్రవీణ్, బన్ని మూర్తి, కిరణ్, సృజన్, అర్జున్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు

కెరమెరి, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి) మండల కేంద్రంలోని శివాలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో విగ్రహాలను పునఃప్రతిష్ఠంచి ఐదేళ్లు పూర్తైన సందర్భంగా వారం రోజులుగా వివిధ కార్యక్రమాలు చేపట్టారు కార్యక్రమంలో గ్రామపటేల్ సోనేరావు, జగన్, రామకృష్ణ, ఎల్లప్ప, సురేష్, పాల్గొన్నారు.

క్రీడలు స్నేహాభావాన్ని పెంపొందిస్తాయి



పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ దండె విఠల్

పెంచికలపేట, ఫిబ్రవరి 3(ఆంధ్రజ్యోతి): క్రీడలు యువతలో స్నేహాభావాన్ని పెంపొంది స్తాయని ఎమ్మెల్సీ దండే విఠల్ అన్నారు. మండల కేంద్రంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను సోమవారం ఎమ్మెల్సీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడలతో పాటు చదువులోనూ రాణించాలని చెప్పారు. . కార్యక్రమంలో నాయకులు రామారావు, రాజన్న, కృష్ణ, శంకర్‌గౌడ్, ఇలియాస్, శ్రీనివాస్, రాజు, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణానికి భూమి పూజ

కాగజ్‌నగర్, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి): ఈసుగాం శివమల్లన్న క్షేత్రంలో స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తుల సౌకర్యార్థం నీటి సౌకర్యం, మరుగుదొడ్ల నిర్మాణానికి దాతల సహకారంతో భూమి పూజ కార్యక్రమాన్ని ఆలయ చైర్మన్ మైలారపు మురళీధర్ సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఈవో వేణుగోపాల్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

తాత వద్దకు చేరిన ధృవన్

● అప్పగించిన ఏఎస్పీ శుభం ప్రకాష్

● పోలీసుల అదుపులో నిందితులు?



ధృవన్‌ను కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్న ఏఎస్పీ శుభం ప్రకాశ్

కరీంనగర్ క్రైం, ఫిబ్రవరి 3(ఆంధ్రజ్యోతి): గంగాధర పోలీస్ స్టేషన్ పరిధిలోని కొండన్నపల్లి గ్రామ శివారులో గత నెల 27న హత్యకుగురైన మమత కొడుకు ధృవన్ తాత వద్దకు చేరుకున్నాడు. కరీంనగర్ రూరల్ ఏసీపీ కార్యాలయంలో ఏఎస్పీ శుభం ప్రకాష్ సోమవారం బాలుడిని తాత, నానమ్మలకు అప్పగించారు. అనంతరం ఆయన సంఘటన వివరాలు వెల్లడించారు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఖాసీంపేటకు చెందిన మమత (25), భరత్ ఆరేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. వారికి నాలుగేళ్ల కుమారుడు ధృవన్ ఉన్నాడు. భార్యాభర్తల మధ్య మనస్పర్థలతో నాలుగు నెలల నుంచి వేరుగా ఉంటున్నారు. మమత తన కొడుకుతో మంచిర్యాలలోని బంధువుల ఇంట్లో ఉంటోంది. గత నెల 25న బంధువుల ఇంటి నుంచి మమత ఆమె కొడుకుతో సహా బయటకు వెళ్లింది. అనూహ్యంగా కొండన్నపల్లి శివారులో హత్యకు గురైంది. మమత వెంట ఉన్న బాలుడు అదృశ్యమయ్యాడు. పోలీసులు ప్రత్యేక పోలీసు బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టారు. చెన్నైలో ఒక హోటల్‌లో ఉన్న నిందితులతో పాటే బాలుడు ఉన్నట్లు గుర్తించారు. పథకం ప్రకారం ఆదివారం వారిని పట్టుకునే ప్రయత్నం చేయగా అప్రమత్తమైన నిందితులు బాలుడిని హోటల్ గదిలో వదిలేసి పారిపోయారు. బాలుడిని కరీంనగర్ తీసుకొచ్చి నానమ్మ, తాతయ్య మేడ రాంచందర్, లక్ష్మికి అప్పగించామని ఏఎస్పీ తెలిపారు. కేసు విచారణ కొనసాగుతున్నదని, మమత హత్యకు కారణమైన నింది తులను త్వరలో పట్టుకుంటామని, పూర్తి వివరాలు వెల్లడిస్తామని వివరించారు. నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు, వారిలో ఒక మహిళ ఉన్నట్లు తెలుస్తోంది.

గని కార్మికుడి ఆత్మహత్య

మంచిర్యాల క్రైం, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి): సీసీసీ నస్పూర్‌కు చెందిన సింగరేణి గని కార్మికుడు సోమవారం పెద్దంపేట - మంచిర్యాల రైల్వే స్టేషన్ మధ్యంలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు రైల్వే ఎస్సై మహేందర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం సీసీసీ నస్పూర్‌కు చెందిన సురేష్(35) ఐకే 1 గనిలో బదిలీ వర్కర్‌గా పని చేస్తున్నాడు. కుటుంబ కలహాలతో ఆదివారం రాత్రి ఇంట్లో నుంచి బయటకు వెళ్లి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

శ్రీరాంపూర్ ఓసీపీలో కేబుల్ చోరీకి యత్నం

● అడ్డుకున్న సెక్యూరిటీ సిబ్బంది ● 120 మీటర్ల కేబుల్ స్వాధీనం

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంపూర్ ఓసీపీలో ఆదివారం రాత్రి కొందరు దొంగలు కేబుల్ చోరీకి యత్నించగా, సెక్యూరిటీ సిబ్బంది దానిని విఫలం చేశారు. 120 మీటర్ల కేబుల్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఆదివారం రెండవ షిఫ్ట్‌లో రాత్రి 10 గంటల సమయంలో కరెంట్ సేవలు నిలిచిపోవడంతో అక్కడ విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ సిబ్బంది ఆరా తీశారు. కొందరు దొంగలు చొరబడి కేబుల్ కట్ చేస్తున్నట్లు గుర్తించారు. వెంటనే ఎస్‌టీఎఫ్ సిబ్బంది అక్కడికి వచ్చి చూడగా పంపులకు వెళ్లే కేబుల్ చోరీకి గురైందని గమనించారు. వెంటనే ఏరియా సెక్యూరిటీ అధికారి జక్కారెడ్డికి సమాచారం ఇచ్చారు. ఆయన వెంటనే అప్రమత్తమై సిబ్బందితో సహా సంఘటనా స్థలానికి వచ్చి గాలింపు చేపట్టగా, వారిని చూసిన దొంగలు 120 మీటర్ల కేబుల్‌ను వదిలి పారిపోయారు. సెక్యూరిటీ సిబ్బంది అప్రమత్తం కాకపోయినట్లయితే సోమవారం ఉత్పత్తికి విఘాతం కలిగేదని కార్మికులు పేర్కొన్నారు.

అనారోగ్యంతో యువకుడి ఆత్మహత్య

జైపూర్, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని టేకుమట్ల గ్రామానికి చెందిన కొత్తపల్లి శ్రీనివాస్ (34) అనే యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ శ్రీధర్ తెలిపారు. శ్రీనివాస్ ఎస్టీపీపీ రైల్వే ట్రాక్‌లో పనిచేసేవాడు. గత సంవత్సరం నుంచి అనారోగ్యంతో బాధపడుతూ పని మానేసి ఇంటి వద్ద ఉంటున్నాడు. ఆసుపత్రుల్లో చూపించుకుని మందులు వాడినా కుదుట పడకపోవడంతో మనస్తాపానికి గురయ్యాడు. ఆదివారం రాత్రి తన భార్య తేజ అత్తగారింట్లో దించి ఇంటికి వచ్చాడు. సోమవారం ఉదయం తన భార్య ఇంటికి వచ్చి తలుపు కొట్టినా తీయకపోవడంతో పక్కింటి వారిని పిలిచి తలుపు పగులగొట్టి చూడగా ఉరి వేసుకుని కనిపించాడు. వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో వారు చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. శ్రీనివాస్ భార్య తేజ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. శ్రీనివాస్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.



శ్రీనివాస్(ఫైల్)

'పది' లక్ష్యం.. వందశాతం

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు, విద్యార్థులు		
జిల్లా	పాఠశాలలు	విద్యార్థులు
కుమరంభీం	45	1,232
ఆదిలాబాద్	46	1,754
మంచిర్యాల	17	378
నిర్మల్	16	419

గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పదో తరగతిలో వంద శాతం ఫలితాల సాధనకు ఐటీడీఏ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. మిషన్ లక్ష్యం పేరిట కొత్త ప్రణాళికను రూపొందించి పకడ్బందీగా అమలు చేస్తు న్నారు. ఐటీడీఏ పీవో సూచనల మేరకు అధికారులు, ప్రధానోపాధ్యా యులు నిత్యం పర్యవేక్షిస్తున్నారు.



ప్రత్యేక తరగతులకు హాజరైన విద్యార్థినులు

● గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో కొత్త ప్రణాళిక

● పకడ్బందీ అమలుకు ఐటీడీఏ అధికారుల చర్యలు

● ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక తరగతులు

వాంకిడి, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి): గిరిజన ఆశ్రమపాఠశాలల విద్యార్థులు పదోతరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలనే ఆశయంతో ఐటీడీఏ అధికారులు మిషన్‌లక్ష్యం పేరిట కొత్త ప్రణాళికను రూపొందించారు. గిరిజన సంక్షేమశాఖ అధికారులు, ఉపాధ్యాయులు సమిష్టిగా కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తూ విద్యార్థులను వార్షిక పరీక్షలకు సన్నద్ధం చేస్తున్నారు. సమగ్రగిరిజనాభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాలో 124 గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. వాటిలో 3,789 మంది గిరిజన విద్యార్థులు పదోతరగతిలో చదువు కుంటున్నారు. తొలిసారి ఆంగ్ల మాధ్యమంలో వార్షిక పరీక్షలు రాస్తున్న విద్యార్థులను పూర్తిస్థాయిలో సన్నద్ధ చేయడం కోసం జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారులు, విద్యాధికారులు, ప్రధానోపాధ్యా యులు విషయ నిపుణుల సలహాలు, సూచనలను పరిగణలోకి తీసుకొని వార్షిక పరీక్షలపై ప్రణాళికను రూపొందించారు. నవంబరు నుంచి 100రోజుల మిషన్ లక్ష్యం ప్రణాళికను ప్రధానోపాధ్యాయులు ఆశ్రమ ఉన్నత పాఠశాలల్లో అమలు చేస్తున్నారు.

తొలిసారి ఆంగ్ల ప్రశ్నా పత్రాలు..

తొలిసారి ఆంగ్ల మాధ్యమంలో వీక్షలు రాస్తున్న గిరిజన విద్యార్థులు ఎక్కడ తడబాటుకు గురికాకుండా ఆంగ్ల ప్రశ్నాపత్రాలపై అవగాహన పెంచుకునేలా నిష్ణాతులతో ప్రత్యేకంగా రూపొందించారు.

● అమలు తీరు ఇలా..

● మిషన్ లక్ష్యం ప్రణాళిక మార్చి 21 నుంచి నిర్వహించే పదో తరగతి వార్షిక పరీక్షల వరకు అమ లు చేస్తారు.

● ప్రతి రోజు ఉదయం 8 నుంచి 9 వరకు, సాయంత్రం 4.30 నుంచి 5.30 వరకు మారిది పరీక్ష లను నిర్వహిస్తున్నారు. జవాబు పత్రాలను మూల్యాంక నం చేసి వారికి అందజేస్తున్నారు.

● విద్యార్థుల ప్రతిభ ఆధారంగా ఏ,బీ,సీ,డీ గ్రూపు లుగా విభజించి విషయ నిపుణులు వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు.

● పాఠ్యాంశాలపై విద్యార్థుల సందేశాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేస్తున్నారు.

ప్రతీ విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ

ఆంగ్ల మాధ్యమంలో తొలిసారి వార్షిక పరీక్షలు రాస్తున్న విద్యార్థులు ఎలాంటి మానసిక ఒత్తిడికి లోను కాకుండా ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నాం. ఎలా సన్నద్ధం కావాలి. జవాబులు ఎలా రాయాలి. మంచి మార్కులు ఎలా సాధించుకోవాలనే అంశాలపై విద్యార్థలకు వివరిస్తు న్నాం. వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేస్తున్నాం.

- నారాయణమూర్తి, వాంకిడి గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు

పకడ్బందీగా అమలుకు కృషి..



పదవ తరగతిలో ప్రతి పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలనే ఉద్దేశ్యంతో ఐటీడీఏ పీవో ఆదే శాల మెరకు విషన్ లక్ష్యం ప్రణాళికలను పకడ్బందీగా అమలు చేస్తున్నాం. ప్రణాళిక తీరుతెన్నులను ఎప్పటి కప్పుడు పాఠశాల ప్రధానోపాధ్యాయుల ద్వారా తెలుసు కుంటున్నాం. తొలిసారి ఆంగ్ల మాధ్యమంలో విద్యా ర్థులు వార్షిక పరీక్షలు రాస్తున్నందున ఒత్తిడికి గురికా కుండా సన్నద్ధం చేస్తున్నాం.

- ఉద్దవ్ - ఏసీఎంవో

'రైతు భరోసా'కు దరఖాస్తు చేసుకోవాలి

● గిరీష్, వ్యవసాయాధికారి



ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ఆంధ్రజ్యోతి : కొత్తగా పాసు పుస్తకాలు వచ్చిన రైతులు రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవచ్చా?

ఏవో : ప్రభుత్వ ఆదేశాల మేరకు 1-1- 2025 నాటికి దరణి(భూమాత) ద్వార వచ్చిన కొత్త పట్టాపాసు పుస్తకాలతో పాటు ఆదార్ కార్డుతో ఈనెల లోపు దరఖాస్తు చేసుకోవాలి. వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలి.

ఆంధ్రజ్యోతి : ఎంత మందికి రెండు లక్షల లోపు రుణం మాఫీ అయింది?

ఏవో : సిర్పూర్(టి) మండలంలో మొత్తం 4,077 మంది రైతులకు రుణ మాఫీ అయింది. మండలంలో 10,397 మంది రైతులు ఉన్నారు. అర్హత ఉన్న వారికి రుణమాఫీ జరకకుంటే అధికారు లను సంప్రదిస్తే వివరాలు చెబుతారు.

ఆంధ్రజ్యోతి : వానాకాలంలో ఎన్ని ఎకరాల్లో పంటలు వేశారు?

ఏవో : మండలంలో వానాకాలంలో 21 వేల ఎకరాల్లో వరి, పత్తి, కంది, పెసర, మినుముల పంటల సాగు చేశారు. అధికారులు పంటల వివరాలు నమోదు చేస్తున్నారు.

- సిర్పూర్(టి), ఆంధ్రజ్యోతి

అటవీ ప్రాంతంలో ఆడ పెద్దపులి

బెల్లంపల్లి, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి): కన్నాల అటవీ ప్రాంతంలో ఆడ పెద్దపులి ఐదు రోజులుగా సంచరిస్తుంది. తిర్యాణి అడవుల నుంచి వచ్చిన పెద్దపులి మూడు రోజుల క్రితం అడవి పందిపై దాడి చేసిన విషయం తెలిసిందే. కలేబరాన్ని ఆదివార రాత్రి, సోమవారం పెద్దపులి తిని వెళ్లిన దృశ్యాలు అటవీ శాఖ అధికారులు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలకు చిక్కినట్లు ఎఫ్ఆర్‌వో పూర్ణచందర్ తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

నేడు అఖిలపక్ష సమావేశం

బెజ్జూరు, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో మంగళవారం అఖిల పక్షం సమావే శం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో గౌరి శంకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

మహిళలు, పిల్లల రక్షణకే పోలీస్ శాఖ ప్రాధాన్యం

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 3(ఆంధ్రజ్యోతి): మహిళలు, చిన్న పిల్లల రక్షణే పోలీసు శాఖ తొలి ప్రాధాన్యం ఇస్తుందని ఎస్పీ డీవీ శ్రీనివాసరావు అన్నారు. సోమ వారం ఆయన మాట్లాడారు. మహిళలు సమస్యలు ఉంటే నిర్భయంగా పోలీసులను సంప్రదించాలన్నారు. మహిళలు, చిన్న పిల్ల లకు చట్టాలపై షీ టీం, భరోసా టీంల ద్వారా అవ గాహ న సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, షీ టీం, భరోసా సెంటర్ ద్వారా 86 హాట్‌స్పాట్లలో 15 అవగాహన సదస్సులతో పాటు రెండు ఫిర్యాదులు స్వీకరించినట్లు తెలిపారు. ఆసిఫాబాద్ డివిజన్ (8712670564), కాగజ్‌నగర్ డివిజన్ (8712670656) నంబర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

బాలేశ్వరాలయం ముస్తాబు



బాలేశ్వరుడి ఆలయం (ఇన్‌సెట్‌లో స్వామి వారు)

» నేడు జాతర » ఏర్పాట్లు పూర్తి చేసిన ఆలయ కమిటీ సభ్యులు

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి): ఆసిఫాబాద్ పట్టణంలోని పెద్దవాగు సమీపంలోని బాలేశ్వరాలయంలో రథసప్తమి వేడుకలను పురస్కరించుకొని ఆలయాన్ని ముస్తాబు చేశారు. మంగళవారం బాలేశ్వరస్వామి జాతర, రథయాత్ర నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. హిందు సంస్కృతి గోండు రాజుల చారిత్రాత్మక వైభవానికి అద్దం పట్టే ఈ శివాలయం భక్తుల కోర్కెలు తీరుస్తూ కొంగు బంగారంగా నిలుస్తోందని చెబుతారు. పట్టణంలో నాలుగు దశాబ్దాల పురాతనమైన ఈ శివాలయంకు ఎంతో చరిత్ర ఉంది. తూర్పు దిశగా పెద్దవాగు జీవనదిగా, ఉత్తర వాహినిగా ప్రవహిస్తుంది. నది ఒడ్డున వెలిసిన బాలేశ్వరాలయంలో ఏటా రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహిస్తారు. ఏటా నిర్వహించే జాతరకు ఆసిఫాబాద్, వాంకిడి, కెరమెరి, తిర్యాణి, రెబ్బెన మండలాల నుంచే కాకుండా పక్కనే ఉన్న మహరాష్ట్ర నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతారు. రథసప్తమి ఉత్సవాలను పురష్కరించుకని గత కొన్ని రోజులుగా ఆలయ కమీటి ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయానికి రంగులు వేసి, సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఆలయం వరకు వీధి దీపాలు అమర్చారు. భక్తులకు అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

నాలుగు దశాబ్దాల క్రితం..

నాలుగు దశాబ్దాల క్రితం ఈ ప్రాంతాన్ని గోండు రాజులు పరిపాలించారు. ఆ కాలంలో పెద్దవాగు ఒడ్డున ఉన్న ప్రాంతంలో ఓ రైతు తన చేనులో దున్నుతుండగా నాగలికి ఏదో తగిలి శబ్దం రాగా ఆ ప్రాంతంలో తవ్వి చూడగా శివలింగం బయటపడింది. ఈ విధంగా బయటపడ్డ శివలింగాన్ని అక్కడే ప్రతిష్ఠించారు. గోండు రాజులు ఈ దేవాలయాన్ని రాతితో నిర్మించినట్లు ప్రచారంలో ఉంది. ఈ దేవాలయంలో శివలింగంతో పాటు వినాయకుడు, గౌరిదేవి, నాగరాజు విగ్రహలు గోడలలో చెక్కబడి ఉన్నాయి. అప్పటి నుంచి ఈ ఆలయంలో ప్రతి రోజు పూజలు నిర్వహించడంతో పాటు రథసప్తమీ రోజు జాతర,రథ యాత్ర నిర్వహిస్తారు. కాగా రథసప్తమి వేడుకలను పురష్కరించుకొని ప్రత్యేక పూజలు, హోమ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. శ్రీలక్ష్మీగణపతి హోమం. గణపతి పూజ, పుణ్యాహవ చనం, అఖండ దీపా స్థాపన, రుద్రాభిషేకం పూజలు వేదపండితులు చేపడుతున్నారు.. హోమ కార్యక్రమానికి పట్టణంలోని భక్తులు పెద్ద సంఖ్యలో హాజరవుతున్నారు.

వైభవంగా నవరాత్రులు

ఆసిఫాబాద్, (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని బాలేశ్వర స్వామి ఆలమంలో నవరాత్రులు వైభవోపేతంగా కొనసాగుతున్నాయి. ఐదో రోజులో భాగంగా సోమవారం ఆలయంలో అర్చకులు శ్రీదర్, అజయ్, విజయ్‌కుమార్ శర్మల ఆధ్వర్యంలో స్వామి వారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, హోమం నిర్వహించారు.



హోమం నిర్వహిస్తున్న భక్తులు

అర్హులకే సంక్షేమ పథకాలు



జైనూర్‌లో మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావ్

జైనూర్, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తుందని డీసీసీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్‌రావ్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని విశ్వప్రసాద్‌రావ్ ప్రారంభించారు. అనంతరం కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందని పార్టీ కార్యాలయం ఎదుట దర్నా నిర్వహించారు. ప్రధాన రోడ్డుపై కాంగ్రెస్ నాయకులు ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. విశ్వప్రసాద్‌రావ్ మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ పేదలకు తీరని అన్యాయం జరిగిందని చెప్పారు. త్వరలో నిర్వహించే స్థానిక ఎన్నికల్లో కేంద్ర వైఫల్యాలను కార్యకర్తలు ప్రజల్లో ఎండగడు తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు మాట్లాడుతూ పేద ప్రజల కష్ట సుఖాల్లో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు పాలు పంచుకుంటుందని చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అబ్దుల్ ముకీద్ , మాజీ వైస్ ఎంపీపీ చిర్లే లక్ష్మణ్, ఆసిఫాబాద్ మాజీ ఎంపీపీ బలేష్‌గౌడ్ పాల్గొన్నారు.

కెరమెరి, (ఆంధ్రజ్యోతి): కెరమెరి మండల కేంద్రంలో డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావు కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, నాయకులు మునీర్ అహ్మద్, లక్ష్మణ్, బాపూరావు, బుచ్చన్న, చరణ్‌తో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

కాగజ్‌నగర్, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ పీఏసీఎస్ కొత్తపేట సహకార సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాస్, మండల వ్యవసాయాధికారి రామకృష్ణ సోమవారం కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కందుల కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నిబంధనల ప్రకారం కొనుగోళ్లు చేపడుతారని చెప్పారు. కార్యక్రమంలో సిర్పూరు వ్యవసాయాధికారి గిరిష్, ఏఈవోలు, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యల కోసం పోరాటం

మందమర్రి టౌన్, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి): సింగరేణిలో కార్మిక సమస్యల పరి ష్కారానికి పోరాటం చేసిన నాయకుడు శంకర్‌రావు అని ఐఎన్టీయూసీ కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్య, ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య తెలిపారు. సోమవారం ఐఎన్టీయూసీ నాయకుని ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథు లుగా హాజరై మాట్లాడారు. సింగరేణిలో ఎలక్ట్రిషియన్‌గా విధులు నిర్వహించి కార్మిక హక్కుల సాధన కోసం కృషి చేశా రనిన్నా చెప్పారు. ఇక నుంచి పూర్తి సేవలను ఐఎన్టీయూసీ వినియోగించుకోనుందని తెలిపారు. శంకర్‌రావును సన్మానించి జ్ఞాపికను అందజేశారు.

నేడు అవగాహన సదస్సు

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 3(ఆంధ్రజ్యోతి): సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు మంగళవారంసింగరేణి వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వ్యాధులపై అవగాహన సదస్సు, వ్యాధి నిర్ధారణ శిబిరం నిర్వహించనున్నట్లు ఏరియా డీజీఎం(పర్సనల్) అరవిందరావు సోమవారం ఒక ప్రకట నలో తెలిపారు. వైద్య బృందం పరీక్షలు నిర్వస్తుందని, వినియోగించుకోవాలని ఆయన కోరారు

కేంద్ర బడ్జెట్‌లో కార్మికులకు అన్యాయం

మందమర్రి టౌన్, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కార్మికులకు అన్యాయం జరిగిందని ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ అన్నారు. కేకే 5 గనిపై సోమవారం కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరు లతో మాట్లాడుతూ దేశ ప్రగతికి వెన్నుముఖలా నిలుస్తున్న కార్మికులకు 12లక్షల వరకు ఉండదని చెబుతూనే తిరిగి టాక్సులు తప్పకుండా విధిస్తారని ఆయన మండిపడ్డారు. మందమర్రి ఏరియాలో కార్మికులకు గనుల డిపార్టుమెంట్ల వద్ద లాకర్స్‌తో పాటు భోజనాలు, అల్పాహారం భుజించేందుకు రెస్టు హాల్స్ నిర్మాణం చేపట్టాలన్నారు. ఇప్పటికే జీఎం దృష్టికి తీసుకె ళ్లామని చెప్పారు.. కార్యక్రమంలో పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్, గని ఇన్‌చార్జి కంది శ్రీనివాస్, ఏరియా నాయకులు సోము శెట్టి రాజేశం పాల్గొన్నారు.



ఉద్యోగులను మోసగించిన యాజమాన్యం

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 3(ఆంధ్రజ్యోతి): సింగరేణి ఉద్యోగులను యాజమాన్యం, ఏఐటీయూసీ మోసగించాయని టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నవంబరు నెలలో డైరెక్టర్(పా)తో జరిగిన నిర్మాణాత్మక సమావేశంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు డిసెంబరు నెల నుంచి ఇన్సెంటివ్ అమలవుతుందని చెప్పారని పేర్కొన్నారు. కానీ ఇప్పుడు సింగరేణి సర్క్యులర్ అందుకు భిన్నంగా ఉందని తెలిపారు. ఫిబ్రవరి, మార్చి నెలల్లో మాత్రమే స్పెషల్ ఇన్సెంటివ్ ఇచ్చేందుకు నిర్ణయించడం సరికాదని పేర్కొన్నారు. డిసెంబరు, జనవరి నెలలకు కూడా ఇన్సెంటివ్ ఇవ్వాలని టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి కోరారు.

'విజిలెన్స్ వేధింపులు మానుకోవాలి'

మందమర్రిటౌన్, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి): సింగరేణిలో మారుపేర్ల పేరిట ఉన్న వారి కుమారులను ఉద్యోగాల్లోకి తీసుకోకుండా విజిలెన్స్ వారు వేధింపులకు పాల్పడుతున్నారని ఐఎఫ్‌టీయూ నాయకులు ఎండీ జాఫర్ ఆరోపించారు. సోమవారం స్థానిక జీఎం కార్యాలయం ముందు విజిలెన్స్ వేధింపులకు నిరసనగా ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో సంవత్సరాల తరబడి ఉద్యోగాలు రాక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయన్నారు. గతంలో మారుపేర్లు మారుస్తామని చెప్పి మర్చిపోయారన్నారు. మారుపేర్ల సమస్య వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పేర్ల మార్పుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఒక కార్మికుని పని కార్మికుని కుమారుడికి ఇవ్వడానికి ఎందుకుఆలస్యం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ విషయంపై బెల్లంపల్లి నుంచి సత్తుపల్లి వరకు యాత్ర చేపట్టనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, తిరుమల, శ్రావణ్, సందీప్, సతీష్, నవీన్, మారుపేర్ల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

తెరపైకి సాగునీటి సంఘాలు..

(5వ పేజీ తరువాయి)

ఈ నీటి సంఘాలు పనిచేయగా, గత పదేళ్లకాలంలో వాటి ఉనికి లేకుండా పోయింది. సాగునీటి వనులను కాపాడటంలో రైతులను భాగస్వాములను చేయాలనే రైతు సంక్షేమ కమిషన్ కోరిక మేరకు సంఘాల ఏర్పాటుకు మార్గం సుగమమైంది. వీటి ఏర్పాటు వల్ల ఎప్పటికప్పుడు కాలువలను, చెరువులను బాగు చేసుకుంటూ, నీటి విడుద ల విషయంలో రైతులను భాగస్వాములను చేసినట్లవుతుంది. ఆయా నీటి వనరుల కింద నిర్దేశించిన ఆయకట్టుకు నీరు అందించేందుకు అవకాశం ఏర్పడుతుంది.

రైతు యాజమాన్య చట్టం ద్వారా..

సాగునీటి సంఘాలను ఏర్పాటు చేసి, నీటి వనరులను అభివృద్ధి చేసే లక్ష్యంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ ప్రభుత్వం రైతు యాజమాన్య చట్టాన్ని 1996లో తీసుకొచ్చింది. అందులో భాగంగా నీటి ప్రాజెక్టుకు నీటి వినియోగదారుల సంఘాలు, డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, ప్రాజెక్టు కమిటీలు ఏర్పాటు చేసింది. అదేవిధంగా చెరువులకు సంఘాలను ఏర్పాటు చేశారు. వీటి ఎన్నికల విషయంలో రకరకాల పద్ధతులు అమలు చేశారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ తీవ్రత కారణంగా ఎన్నికల ప్రక్రియ నిలిచిపోగా, అప్పటికే ఉన్న పాలకవర్గాలనే కొనసాగిస్తూ ప్రత్యేక జీవోలు తీసుకువచ్చారు. అనంతరం తెలంగాణ రా ష్ట్ర ఏర్పాటు జరిగిన తరువాత సాగునీటి సంఘాలను ప్రభుత్వం పట్టించుకోలేదు. చెరువులను సాగునీటి సంఘాల ద్వారా కాకుండా మిషన్ కాకతీయ పేరుతో అధికారులతోనే అభివృద్ధి చేసే కార్యక్రమం తీసుకున్నారు. దీంతో సాగునీటి సంఘాలు పూర్తిగా ఉనికిని కోల్పోయాయి.

● నేతలకు పదవులు..

నీటి వనరులను కాపాడుకోవడంతో పాటు ఉత్సా హవంతమైన నాయకత్వ లక్షణాలున్న వారికి ఈ పదవులు ఇవ్వడం వల్ల కొంత మేరకు రాజకీయ నిరు ద్యోగత తీరుతుందన్న అభిప్రాయం ఉంది. వివిధ హోదాల్లో నాయకులు ఉండటం వల్ల వారు పార్టీ అభివృద్ధికి కృషి చేసే అవకాశం ఉంటుంది. దీని వల్ల జిల్లాలో పదుల సంఖ్యలో నీటి సంఘాల పదవులు అందుబాటులోకి వస్తాయి.

ప్రతీ ఉద్యోగికి పదవీ విరమణ సహజం

మంచిర్యాల డీడీ రవీందర్ గౌడ్

లక్సెట్టిపేట, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి): ప్రతీ ఉద్యోగికి పదవి విరమణ సహజమని షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ రవీందర్ గౌడ్ అన్నారు. పట్టణంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో ఆదివారం సాయంత్రం అన్వర్‌ఖాన్ పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వాచ్‌మెన్‌గా మనకు సేవలందించి విశ్రాంతి తీసుకుంటున్న ఉద్యోగి అన్వర్‌ఖాన్‌ను ప్రతీ ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం వార్డెన్స్‌తో కలిసి ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో రాజు, రాజగోపాల్‌రావు, గోపాల్, కిషోర్‌కుమార్, ధర్మనందగౌడ్, రమేష్, శ్రీనివాస్ ఉన్నారు.

'లక్ష డప్పులు వేలగొంతులకు కదం తొక్కాలి'

మందమర్రి టౌన్, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 7న హైదరాబాద్‌లో తలపెట్టిన లక్ష డప్పులు వేల గొంతుల కార్యక్రమానికి మాదిగ సామాజిక వర్గం కదం తొక్కాలని ఎమ్మార్పీఎస్ ఆదిజాం బవ సంఘం మాదిగ యూత్ ఫెడరేషన్ నాయకులు తెలిపారు. సోమవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద పోస్టర్ల ఆవిష్కరణ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మందమర్రి నుంచి 300 మంది తరలి వెళ్లనున్నట్లు వారు తెలిపారు. అనంతరం పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జీడి సారంగం, మిట్టపల్లి బాపు, పంబాల రాజనర్సు, నరేష్, శ్రీనివాస్, రాజ్‌కుమార్, వెంకన్న మాదిగలు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌లో బీజేపీ నాయకుల ఫిర్యాదు



పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న బీజేపీ నాయకులు

చెన్నూరు, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి) : చెన్నూరులోని అంబేద్కర్ చౌక్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ దిష్టిబొమ్మను దహనం చేయడంపై బీజేపీ నాయకులు సోమవారం కాంగ్రెస్ నాయకులపై చెన్నూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండగా అధికార పార్టీ దురంహకారంతో ఇలా చేయడం సరైంది కాదన్నారు. దిష్టిబొమ్మను దహనం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు జాడి తిరుపతి, బత్తుల సమ్మయ్య, శ్రీపాల్ పాల్గొన్నారు.

'సీపీఎస్ రద్దుకు కృషి చేస్తా'

నస్పూర్, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి) : మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు అవకాశం ఇస్తే సీపీఎస్‌ను రద్దుకు కృషి చేస్తానని టీఎస్ సీపీఎస్ ఈయు ఎమ్మెల్సీ అభ్యర్థి తిరుమల రెడ్డి ఇన్నారెడ్డి అన్నారు. నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో సోమవారం మాట్లాడారు. ఇప్పటి వరకు చాలా సార్లు ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగాయని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సీపీఎస్‌ను ఏవరూ కూడా రద్దుకు ప్రయత్నించలేదన్నారు. తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.

బెల్లంపల్లికి చేరుకున్న ఛలో కొత్తగూడెం యాత్ర



బెల్లంపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న మారుపేర్ల సంఘం నాయకులు

బెల్లంపల్లి, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి) : సింగరేణి ఉద్యోగుల మారుపేర్లు మార్చాలని, విజిలెన్స్ పెండింగ్ కేసులు త్వరగా పరిష్కరించాలని కోరుతూ సింగరేణి మారుపేర్ల సంఘం నాయకులు చేపట్టిన ఛలో కొత్తగూడెం యాత్ర సోమవారం బెల్లంపల్లికి చేరుకుంది. యాత్రకు సింగరేణి ఆపరేటర్స్ అండ్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బెడ్డల విజయ్‌కుమార్ స్వాగతం పలికారు. అనంతరం నాయకులు తిలక్ స్టేడియం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు బడికెల శ్రావణ్, మారుపేర్ల సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న విద్యార్థుల నృత్యాలు

తాండూర్, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి) : తాండూర్ మండల కేంద్రంలోని విద్యా భారతి ఉన్నత పాఠశాల విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. పాఠశాల స్థాపించి 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం రాత్రి సిల్వర్ జుబ్లీ వేడుకలను నిర్వహించారు. పాఠశాల ఫౌండర్ కరస్పాండెంట్ సురబి ఆగమరావు మాట్లాడుతూ తక్కువ మంది విద్యార్థులతో పాఠశాలను ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు, విద్యావేత్త ప్రొఫెసర్ ఎమ్మెల్సీ కోదండరామ్, పాఠశాల డైరెక్టర్ శరత్‌కుమార్, యూనియన్ లీడర్స్, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆంక్షలు కట్టుదిట్టం...

● కవ్వాల టైగర్ జోన్‌లోకి రాత్రి 9 నుంచి ఉదయం 6 గంటల వరకు రాకపోకలు బంద్

● అటవీ కారిడార్‌లో వన్యప్రాణుల సంరక్షణే లక్ష్యం

● మండి పడుతున్న మండల ప్రజలు



తపాలపూర్ అటవీ చెక్‌పోస్టు

జన్నారం, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి) : కవ్వాల టైగర్‌జోన్ ఏర్పడిన తర్వాత స్థానికంగా ఉన్న జన్నారం మండలం దేశ పటంలో 44వ టైగర్ రిజ ర్వ్‌గా గుర్తింపు పొందిందని మండలవాసులు సంబరపడ్డారు. దీంతో అభివృద్ధి పథంలో మరింత ముందుకు వెళ్తుందని ఆ కాంక్షించారు. కానీ అభివృద్ధి మాట దేవుడెరుగు ఇప్పుడు ఆంక్షల వలయంలో మండలం చిక్కుకుందని బాధపడే పరిస్థితి నెలకొంది. కవ్వాల టైగర్ జోన్ ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు కవ్వాల అభయరాణ్యాన్ని అభివృద్ధి పరిచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అటవీ సంరక్షణకోసం కోట్ల రూపాయలు వెచ్చించి అడవిలో అభివృద్ధి పనులు చేపడుతున్నారు. ఇందులో భాగంగా కవ్వాల టైగర్ జోన్‌లో వన్యప్రాణులు స్వేచ్ఛగా తిరిగేందుకు ఏర్పాట్లతో పాటు నీటి వసతి కల్పించడం, గడ్డి క్షేత్రాలను ఏర్పాటు చేయడం వంటివి చేపట్టి శాకాహార జంతువులసంఖ్య పెంచేం దుకు కృషి చేస్తున్నారు. దీంతో మాంసాహార జంతు వులైన పులులు పక్క రాష్ట్రాల్లో ఉన్న టైగర్ రిజర్వ్‌లో నుంచి తరలివస్తాయని ఆ కాంక్షించారు. ఇప్పటికీ వస్తూ వెళ్తూ వాటి కారిడార్‌లో తిరుగుతున్నాయి. అయితే వీటి సంరక్షణకు అటవీ శాఖాధికారుల చర్యలతో జన్నారం అటవీడివిజన్ ప్రాంతంలో ఉండే ప్రజల పరిస్థితి అగమ్య గోచరంగా మారుతోంది. వన్యప్రాణుల సంరక్షణకోసం అటవీశాఖ రోజుకో రీతిలో కొత్తకొత్త ఆంక్షలు పెడుతోంది. గతంలో స్థానికంగా ఉన్న పశువులను అడవిలోకి వెళ్లకుండా ఆంక్షలు విధించడంతో పలుమార్లు రైతులు నిరసన తెలిపి ధర్నాలు చేశారు. అటవీశాఖ అనుకున్న విధంగా పూర్తిస్థాయిలో నిరోధించగలిగింది. ఇప్పుడు గతంలో కంటే కొత్తగా కవ్వాల టైగర్ రిజర్వ్‌లోని కోర్ ఏరియా గుండా ఉన్న ప్రధాన రహదారులు 60కిలో మీటర్ల మేర ఆంక్షలు విధించి కట్టుదిట్టం చేశారు. రాత్రి 9గంటలు దాటితే వాహనాలకు అనుమతులు నిరాకరిస్తూ నిబంధనలను కఠినతరం చేశారు. స్థానికులు స్వగ్రామాలకు చేరేందుకు వారి ధృవ పత్రాలు చూపించి రావచ్చుకానీ స్థానికేతరులకు అను మతులను నిరాకరించినట్లు ఉత్తర్వులు జారీ అయ్యాయి.

తగ్గిన వన్య ప్రాణుల మృత్యువాత ..

గతంలో కవ్వాల అటవీ డివిజన్ పరిధిలోని కోర్ ఏరియాగుండా భారీవాహనాలు వెళ్లడంవల్ల సంవత్సర కాలంలో పదులసంఖ్యలో వన్యప్రాణులు వాహనాలు ఢీకొని మృత్యువాత పడేవి. నిబంధనలు తేవడంతో పూర్తిస్థాయిలో మరణాలు తగ్గినట్లు అటవీ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. రానున్నరోజుల్లో కోర్‌ఏరియాలో వాహనాల ద్వారా వన్య ప్రాణులు మృత్యువాత పడ కుండా ఉండాలంటే వాహనాలను పూర్తిస్థాయిలో మిగతా టైగర్ రిజర్వ్‌ల్లాగా నిబంధనలు కఠినతరం చేస్తేనే సఫలీకృతం అవుతా మనే ఉద్దేశ్యంతో ఉన్నారు.

మండి పడుతున్న ప్రజలు

ఉమ్మడి జిల్లాలో జన్నారం మండలం ఎంతో వైభవంగా ఉండేది. మంచిర్యాల నుంచి ఆదిలాబాద్ జిల్లా కేం ద్రానికి వెళ్లే ప్రతీ ప్రయాణికుడు జన్నారం మండల కేంద్రంలో ఆగి భోజనాలు, టిఫిన్‌లు చేసేవారు. దీనికి తోడు భారీ వాహనాలు వివిధ జిల్లా కేంద్రాలకు రాకపోకలు సాగించేవి. దీంతో జన్నారం మండల కేంద్రంతో పాటు మండలం లోని ఇందన్‌పల్లి హోటళ్లకు గిరాకీలు ఉండేవి. ప్రతి వాహనం ఆగి భోజనాలు, టిఫిన్‌లు చేయడమే కాకుండా వాణిజ్య వ్యాపార పరంగా అభివృద్ధి పథం లో ఉండేవి. ఇప్పుడు క్రమక్రమంగా వాహనాలను నిరోధించడంతో పాటు రోడ్డువిస్తరణ పనులను కోర్ ఏరియా అటవీ ప్రాంతంలో నిర్మాణానికి అనుమ తులు లేవు. దీంతో ఉన్న రోడ్డుపై భారీ వాహనాలు వెళ్లలేక ఆంక్షలు విధించడంతో కోర్ ఏరియాలోకి రాలేకపో వడంతో ఇప్పటికే ఇందన్‌పల్లిలో 90శాతం హోటళ్లు మూసివేశారు. ఉపాధికోల్పోయి వేరే జిల్లాకు, పట్టణ కేంద్రాలకు వెళ్లి ఆనాటి యాజమానులు నేడు కూలీలుగా మారారు. దీనికి తోడు వాణిజ్య పరంగా భారీ వాహనాలు రాకపోవడంతో మండలం పూర్తి స్థాయిలో వెల వెలబోయే పరిస్థితి నెలకొంది. గతంలో రియల్ ఎస్టేట్ మూడు పువ్వులు ఆరు కాయలుగా ఉండేది. ఇప్పుడు జన్నారం మండలంలో గుంట భూ మి కొనేవారు లేక ఇబ్బందులు పడుతున్నారు. టైగర్ జోన్‌తో మండలం అభివృద్ధి చెందుతుందనుకుంటే పూర్తిస్థాయిలో ఆంక్షల వలయంలోకి నెట్టే శారని మండల ప్రజలు మండిపడుతున్నారు.

పెరిగిన దూరభారం...

కవ్వాల టైగర్ జోన్‌లో కోర్ ఏరియాలోని సుమారు 60 నుంచి 90కిలో మీటర్ల మేర రహదారులు ఉన్నాయి. మంచిర్యాల నుంచి తపాలపూర్ చెక్‌పోస్టు మీదుగా ఆదిలాబాద్ జిల్లాలోని ఉట్నూరు సరిహద్దు ప్రాంతమైన కొత్తగూడెం అటవీ చెక్‌పోస్టు వరకు, నిర్మల్ జిల్లాలోని పాండవపూర్ అటవీచెక్‌పోస్టు వరకు సుమారు 90కిలోమీటర్ల మేర రహదారులు విస్తరించి ఉన్నా యి. లక్సెట్టిపేట, మంచిర్యాల వైపు నుంచి ఆదిలాబాద్, ఉట్నూరు వెళ్లే వారికి దూర భారం పూర్తిస్థాయిలో తగ్గుతుంది. సుమారు90 కిలో మీటర్లు ఉంటే ఇప్పుడు నిబంధనలు విధించడంతో సుమారు 270 కిలోమీటర్ల దూర భారం పెరగనుంది. లక్సెట్టిపేట, ధర్మపురి, జగిత్యాల, మెట్‌పల్లి, ఆర్మూర్, నిర్మల్ మీదుగా ఆదిలాబాద్‌కు వెళ్లాలి. నిర్మల్, ఖానాపూర్‌లకు వెళ్లాలంటే లక్సెట్టిపేట, ధర్మ పురి, జగిత్యాల, రాయికల్, కడెం, ఖానాపూర్ మీదుగా 110కిలోమీటర్లు ప్రయాణించాలి. రాత్రిపూట వాహనాలను నిరోధించడంతో వాహనదారులు ఇబ్బందులు పడే పరిస్థితులు నెలకొన్నాయి.

ఆంక్షలు ఎత్తివేయాలని రాజుకుంటున్న ఉద్యమం

కవ్వాల అభయారణ్యంలో ఆంక్షలతో మండల అభివృద్ధిని ముడిపెడుతున్నారని, మండలంలో పలు స్వచ్ఛంద సంస్థలనాయకులు ఉద్యమకార్యాచరణకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే ఆంక్షలు విధిస్తూ జీవో విడుదల కావడంతో ఉద్యమాలు చేసేందుకు మండలకేంద్రంలోని హరిత రిసార్టులో మండల ప్రజలు, నాయకులు రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. అంచెలంచెలుగా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరిస్తున్నారు.

ఆంక్షలు ఎత్తేసే వరకు ఉద్యమిస్తాం ..



కవ్వాల టైగర్ జోన్‌లో ఆంక్షల పేరుతో మండల అభివృద్ధికి అడ్డు పడుతున్న అటవీ శాఖ ఆంక్షలు ఎత్తివే సే వరకు ఉద్యమిస్తాం. ఇప్పటికే గ్రామ గ్రామాన తి రుగుతూ అటవీ శాఖ చేస్తున్న అరాచకాలపై ప్రజలకు అవగాహన కల్పించాం. ఇప్పుడు ప్రత్యక్షంగా ఉద్యమ కార్యాచరణతో ముందుకు వెళ్తాం. అటవీ శాఖ ఆంక్షలు ఎత్తివేయాలి. వాహనాలను అనుమతించాలి.

\- భూమాచారి, జన్నారం

ఆంక్షలు తొలగించి అభివృద్ధి చేయాలి ..



జన్నారం అటవీ ప్రాంతంలో ఆంక్షలు పూర్తిస్థాయిలో తొలగించి అభివృద్ధికి అటవీశాఖ తోడ్పడాలి. ఆంక్షలు విధించడం మానుకోవాలి. రానున్న రోజుల్లో ఉద్యమా న్ని పూర్తిస్థాయిలో తీవ్రతరం చేస్తూ ముందుకు వెళ్తాం. జన్నారం మండల కేంద్రానికి వచ్చే రహదారులకు రో డ్డు విస్తరణకు అనుమతులు ఇవ్వాలి.

\- మహేష్, జన్నారం

సదరం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

మంచిర్యాల కలెక్టరేట్, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 5 నుంచి నిర్వహించనున్న సదరం శిబిరాలను అర్హత గల దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని డీఆర్‌డీవో కిషన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 5న మూగ చెవుడు, 11, 19 తేదీల్లో శారీరక వికలాంగులు, 25న మానసిక వికలాంగులు, 28న కంటి చూపు పరీక్షలు నిర్వహిస్తామన్నారు. దివ్యాంగులు ముందుగా మీ సేవలో స్లాట్ బుక్ చేసుకుని నిర్ణీత తేదీల్లో శిబిరానికి హాజరు కావాలని కోరారు.

అక్రమంగా తరలిస్తున్న కలప పట్టివేత

దండేపల్లి, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి): దండేపల్లి మండలం మామిడిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఊట్ల గ్రామం నుంచి ద్విచక్ర వాహనంపై తరలిస్తున్న కలప దుంగలను అటవీ శాఖ అధికారులు పట్టుకున్నారు. అటవీ ప్రాంతంలో నిల్వ ఉంచి బైక్‌పై తరలిస్తున్నారని సమాచారం మేరకు బేస్ క్యాంప్ సిబ్బంది కర్ణపేట కడెం ప్రధాన కాలువ వద్ద మాటువేశారు. బైక్‌పై 9దుంగలతో వస్తుండగా దానిని వెంబడించగా గుర్తు తెలియని వ్యక్తులు బైక్ వదిలేసి పారిపోయారు. కలప, బైక్‌ను స్వాధీనం చేసుకుని తాళ్లపేట అటవీ రెంజ్ కార్యలయానికి తరలించారు. కలప దుంగల విలువ రూ. 33,300 విలువ ఉంటుందని అటవీ శాఖ అధికారులు వెల్లడించారు.

ప్రతీ ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలి



మాట్లాడుతున్న వైద్యురాలు మౌనిక

లక్సెట్టిపేట, ఫిబ్రవరి,03(ఆంధ్రజ్యోతి): యుక్త వయస్సు విద్యార్థినులు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతీ ఒక్కరూ తప్పకుండా వ్యక్తిగత పరిశుభ్ర తను పాటించాలని డాక్టర్ మౌనిక అన్నారు. పట్ట ణంలోని సాంఘీక సంక్షేమ పాఠశాలలో సోమవారం ఏర్పాటు చేసిన గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ కార్య క్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 9తరగతి నుంచి ఆపై చదివే విద్యార్థినులు మంచి పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. దుస్తులు ఎప్పటిక ప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. స్థానిక ఉమెన్ పీసీ ప్రవణిక మాట్లాడుతూ గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ రెమాకళ్యాణి, వైస్ ప్రిన్సిపల్ మహేశ్వర్‌రావు, ప్రోగ్రాం కోఆర్డీనేటర్లు శ్రీలత, ప్రవీణ, పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో కంటి ఆపరేషన్‌లు

చెన్నూరు, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి) : లయన్స్‌క్లబ్ ఆద్వర్యంలో వసంత పంచమిని పురస్కరిం చుకుని చెన్నూరులోని జగన్నాథ ఆలయంలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. డాక్టర్ భాస్కర్ మాదేకర్ ఉదార నేత్రి వైద్యశాల రేకుర్తి కరీంనగర్ వారి సౌజన్యంతో లయన్స్‌క్లబ్ వైస్ చైర్మన్ చిదురా సురేష్ సహకారంతో జైహింద్ ఆఫీసర్స్‌క్లబ్‌లో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరానికి 240 మంది కంటి పరీక్షలు చేయించుకోగా 164 మంది కంటి ఆపరేషన్‌ల కోసం అర్హత పొందినట్లు రేకుర్తి కంటి ఆసుపత్రి ప్రతినిధి ప్రభాకర్ తెలిపినట్లు చెన్నూరు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు జాడి తిరుపతి తెలిపారు. మొదటి విడతగా 42 మందిని కంటి ఆపరేషన్‌ల కోసం పంపించినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి వెంకటనర్సయ్య, కోశాదికారిగా నిమ్మల సాగర్, ఐక్యాంపు చైర్‌పర్సన్ వెంకటేశ్వర్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

చెన్నూరు, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి) : బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడిగా నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్ నియామక మైన సందర్భంగా సోమవారం రాత్రి బీజేపీ నాయకులు చెన్నూరులోని పాత బస్టాండ్ వద్ద సంబరాలు నిర్వహించారు. స్వీట్లు పంచి పెట్టి బాణాసంచా కాల్చారు. నాయకులు తిరుపతి, సమ్మయ్య, వెంకటేశ్వర్లు, శ్రీపాల్ పాల్గొన్నారు.

దండేపల్లి: అనారోగ్యంతో బాధపడుతున్న దండేపల్లి మండలం కర్ణపేటలో నాయకపుగూడ చెందిన మారినేని మంజులకు తాజా మాజీ సర్పంచు రాజేశ్వరీ దండేపల్లికి చెందిన అమ్మ ఫౌండేషన్ నిర్వాహకులు చేయూతనందించారు. దాతల సహకారంతో రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులను అందజేశారు. అమ్మ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు వెంకటేష్, అధ్యక్ష కార్యదర్శులు బానుప్రసాద్, కుమార స్వామి, మాజీ సర్పంచు రాజేశ్వరీ పాల్గొన్నారు.

లక్సెట్టిపేట: పట్టణంలోని విశ్రాంతి భవనంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో వేల గొంతులు లక్ష డప్పులు పోస్టర్లను శనివారం నాయకులు విడుదల చేసారు.

తాండూర్ : మండలంలోని రెండు జిన్నింగు మిల్లుల్లో పత్తి, పత్తి గింజల అధిక నిల్వ కారణంగా ఈ నెల 5వ తేదీ వరకు పత్తి కొనుగోళ్లు తాత్కాలికంగా బంద్ చేస్తున్నట్లు బెల్లంపల్లి వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 6 నుంచి కొనుగోళ్లు యదావిధిగా కొనసాగుతాయన్నారు.

కన్నెపల్లి : కన్నెపల్లిలోని కేజీబీవీ పాఠశాలలో సోమవారం మహిళ సాధికారత హబ్ జండర్ స్పెషలిస్టు మౌనిక, ఆర్థిక అక్షరాస్యత నిపుణురాలు లిప్సికలు విద్యార్థినులకు మహిళ సాధికారతపై అవగాహన కల్పించారు. స్పెషల్ ఆఫసీర్ పద్మ, విద్యార్థినులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భీమారం : మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద సోమవారం ప్రధాని మోదీ దిష్టి బొమ్మను కాంగ్రెస్ నాయకులు దహనం చేశారు. కాంగ్రెస్ నాయకుడు పోడేటి రవి మాట్లాడుతూ తెలంగాణపై సవతి తల్లి ప్రేమ చూపుతూ వివక్షకు గురి చేయడం అన్యాయమన్నారు. కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి, లక్ష్మణ్, తిరుపతి, అమర్‌సింగ్, రమేష్, శ్రావణ్ పాల్గొన్నారు.

హాజీపూర్ : గుడిపేటలోని 13వ బెటాలియన్ కమాండర్ వెంకట రాములు ఆధ్వర్యంలో ఏఆర్‌సీ శిక్షణలో ఉన్న కంపెనీ పోలీసులు మంచిర్యాలలోని ఆనంద నిలయం శరణాలయానికి నిత్యవసర సరుకులు, పండ్లు అందజేశారు.

శ్రీరాంపూర్: హెచ్‌బీఎల్‌ఆర్ఎస్ రికవరీ డబ్బును తిరిగి కార్మికులకు చెల్లించాలని ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శులు కందికట్ల వీరభద్రయ్య, సమ్మయ్య బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కే బాజీసైదా డిమాండ్ చేశారు.

అమ్మవారికి పూజలు..

చిన్నారులకు అక్షరాభ్యాసాలు

● జిల్లా వ్యాప్తంగా వైభవంగా వసంత పంచమి వేడుకలు

● ఆలయాల్లో ప్రత్యేక పూజలు





చెన్నూర్, మంచిర్యాలలో చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహిస్తున్న అర్చకులు

చెన్నూరు, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి) : జిల్లా వ్యాప్తంగా వసంత పంచమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. చెన్నూరులోని శివాలయంలో అర్చకులు మహేశ్వర్ శర్మ చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. అంగ్రాజ్‌పల్లి గ్రామంలో వివేకానంద విద్యా మందిర్ పాఠశాలలో చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. ప్రధానోపాధ్యాయుడు పిట్టల రాజేందర్ సరస్వతి మాతకు పూజలు చేశారు.

తాండూర్ : మండలంలోని సేవా జ్యోతి శరణాలయంలో ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షురాలు శ్రీదేవిమల్లేశం పిల్లల చేత అక్షరాభ్యాసం చేయించారు. సరస్వతి చిత్రపటానికి పూలమాలలు వేశారు. పురోహితులు కస్తూరి మొండయ్యచారి, అన్నపూర్ణ, శ్యాంరావు పాల్గొన్నారు.

దండేపల్లి: గుడిరేవు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బొలిశెట్టి బుచ్చన్న, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ స్వరూప, ఉపాధ్యాయురాలు శ్యామల అనిత. అంగన్‌వాడీ టీచర్లు లక్ష్మి పిల్లలకు అక్షరా భ్యాసం నిర్వహించారు.

గర్మిళ్ల/మంచిర్యాల కలెక్టరేట్ : పట్టణంలోని విశ్వనాథ ఆలయంలో చిన్నారులకు అర్చకులు వామనభట్ల బాలకృష్ణశర్మ అక్షరాభ్యాసం చేయించా రు. ఆలయ ఈవో ముక్త రవి పాల్గొన్నారు.

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్ ఏరియాలోని విశ్వ శాంతి, ఎయిమ్స్ పాఠశాలల్లో సరస్వతీ పూజ చేసి చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఎయిమ్స్ కరస్పాండెంట్ షైదం రామకృష్ణ, డైరెక్టర్లు తూడి రమణారెడ్డి, కోరెపు రాజు, విశ్వశాంతి పాఠశాల కరస్పాండెంట్ రమేష్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

మందమర్రి టౌన్ : పట్టణంలోని తవక్కల్ పాఠశాలలో చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్ అజీజ్ చిన్నారులతో అక్షరాలు దిద్దించారు.



దండేపల్లి మండలం గుడిరేవులో..

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



తెరపైకి సాగునీటి సంఘాలు..!



- ఏర్పాటు దిశగా ప్రభుత్వం కసరత్తు
- ప్రతిపాదనలకు అధికారుల సమాయత్తం
- జిల్లాలో 1239 చెరువులు, 27 చెక్ డ్యాంలు
- కడెం ప్రాజెక్టు ద్వారా సాగునీరు
- గతంలో టీడీపీ హయాంలో సంఘాల ఏర్పాటు
- మిషన్ కాకతీయ పేరుతో అటకెక్కించిన బీఆర్ఎస్

మంచిర్యాల, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి): సాగునీటి సంఘాలు మళ్లీ తెరపైకి రానున్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో టీడీపీ హయాంలో వీటిని ఏర్పాటు చేయగా... ఆ తర్వాత కాంగ్రెస్ హయాంలో తెలంగాణ ఉద్యమం కారణంగా ఎన్నికలు జరగలేదు. అనంతరం రాష్ట్ర ఆవిర్భావం జరిగి అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించలేదు. దాంతో పదేళ్లకుపైగా మనుగడలో లేని సాగునీటి సంఘాలను పునరుద్ధరించాలని ఇటీవల ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ కోరిన మేరకు రాష్ట్రంలో మళ్లీ నీటి సంఘాలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం పూనుకోవడంతో ప్రతీ చెరువు కింద ప్రత్యేకంగా సంఘాన్ని ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనలపై ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ పాలక మండళ్లను నామినేషన్ విధానంలో భర్తీ చేయాలా...? లేక ఎన్నికల విధానంలో నియమించాలా...? అన్నదానిపై సమాలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది.

సాగునీటి సంఘాల విధులు....

రైతుల సమూహాలు సాగునీటి అవసరాలను సమన్వయం చేసుకొని, నీటిని సమర్థవంతంగా ఉపయోగించుకునేందుకు కలిసి పని చేయడానికి, నీటి పంపిణీ, కాలువల నిర్వహణ, నీటి నాణ్యతా పరిరక్షణకు ఉద్దేశించి ఏర్పాటు చేసేవి సాగునీటి సంఘాలు. నీటి నిర్వహణలో ఈ సంఘాల పాత్ర ఎంతో ఉంటుంది. అందరికీ సమానంగా నీరు అందేలా చూడడం, నీటిని సమర్థవంతంగా ఉపయోగించుకోవడం ద్వారా నీటి వృధాను తగ్గించడం, కాలువలను శుభ్రంగా ఉంచడం, వాటికి ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయడం, నీటి నాణ్యతను కాపాడడానికి చర్యలు తీసుకోవడం, నీటి వినియోగంలో రైతుల మధ్య సహకారాన్ని పెంపొందించడం సాగునీటి సంఘాల ప్రధాన విధులు. సంఘాలు ఏర్పాటైతే....నీటి నిల్వలు, పంపిణీ షెడ్యూల్ నిర్వహణను పకడ్బందీగా అవి అమలు చేస్తాయి. నీటి నాణ్యతను పరీక్షించడంతో పాటు ప్రభుత్వంతో సమన్వయం చేసుకొని, నీటి అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలలో పాలుపంచుకుంటాయి. రైతు సంఘాల ఏర్పాటు తర్వాత ప్రభుత్వం వాటికి అవసరమైన ఆర్థిక సాయం, శిక్షణ, సాంకేతిక సహాయం అందిస్తుంది. సంఘాలు రైతుల జీవనాధారమైన వ్యవసాయానికి ఎంతో ఉపయోగపడతాయి. ఈ సంఘాలను బలోపేతం చేయడం ద్వారా నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవచ్చు.

రైతు కమిషన్ సూచన మేరకు....

సాగునీటి వినియోగదారుల సంఘం వ్యవస్థను పునరుద్ధరించడం వల్ల సాగునీటి వనరులను సక్రమంగా వినియోగించుకోగలుగుతారని వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ అభిప్రాయ పడుతోంది. వాటి బాగోగులు ఎప్పటికప్పుడు చూడగలుగుతామని ప్రభుత్వానికి నివేదించింది. ఆంధ్రప్రదేశ్‌లో నీటిసంఘాలకు ఇటీవలే ఎన్నికలు నిర్వహించింది. సాగునీటి సంఘాల ఏర్పాటుకు సంబంధించి విధివిధానాలను ఖరారు చేసేందుకు కాంగ్రెస్ రాష్ట్ర నాయకుల నేతృత్వంలోని బృందం ఇప్పటికే ప్రాథమిక నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. వీటిపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించిన క్రమం లో సంఘాల ఏర్పాటుపై రైతుల్లో ఆసక్తి నెలకొంది. కాలువల మరమ్మతులు, నిర్వహణ పనులను చేయ డానికి సంఘాలకు ప్రభుత్వం నిధులు ఇవ్వనున్న దృష్ట్యా నీటి వినియోగంలో అవినీతి అక్రమాలకు తా వులేకుండా ఉండేందుకు మార్గదర్శకాలను పకడ్బం దీగా రూపొందించడంపై ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

జిల్లాలో చెరువుల సంఖ్య....

మంచిర్యాల జిల్లాలో చిన్నవి, పెద్దవి కలిపి మొత్తం 1,239 చెరువులున్నాయి. కడెం ప్రాజెక్టు నీటిని కాలువల ద్వారా ఈ చెరువుల్లో నింపి జిల్లాలోని దండేపల్లి, లక్షెట్టిపేట, హాజీపూర్ వండలాల్లోని సుమారు మూడు వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అం దిస్తున్నారు. వీటితో పాటు జిల్లా వ్యాప్తంగా 27 వర కు చెక్ డ్యాంలు కూడా ఉన్నాయి. గతంలో కడెం ప్రాజెక్టు పరిధిలో...

(తరువాయి 7వ పేజీలో)

బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా వెంకటేశ్వర్‌గౌడ్



చెన్నూరు, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి):చెన్నూరు పట్టణానికి చెందిన నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్ బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా నియమితులయ్యారు. బీజేపీ రాష్ట్రఎన్నికల అధికారి లక్ష్మీనారాయణ వెంకటేశ్వర్‌గౌడ్‌ను నియమిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. వెంకటేశ్వర్‌గౌడ్ గతంలో బీజేపీ జిల్లా కార్యదర్శిగా, ఉపాధ్యక్షుడిగా పనిచేశారు.

ప్రారంభమైన ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు



పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఇంటర్మీడియట్ విద్యాధికారి

మంచిర్యాలక్రైం, ఫిబ్రవరి3 (ఆంధ్రజ్యోతి) : మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. మంచిర్యాల ఇంటర్మీడియట్ విద్యాధికారి అంజయ్య తెలిపిన వివరాల ప్రకారం మొత్తం 15పరీక్ష కేంద్రాలు ఉండగా జనరల్ 13, ఒకేషనల్ 2. జనరల్‌లో 548 విద్యార్థులకు 533 మంది హాజరయ్యారు. ఒకేషనల్‌లో 561 విద్యార్థులకుగాను 481 మంది హాజరయ్యారు. మొత్తం91 శాతం హాజరుశాతం నమోదైంది. పలు కేంద్రాలను ఆయన పరిశీలించారు.

ఆంక్షలు కట్టుదిట్టం..

- కవ్వాల టైగర్ జోన్‌లోకి రాత్రి 9 నుంచి ఉదయం 6 గంటల వరకు రాకపోకలు బంద్

7

నులి పురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలి



పోస్టర్లను విడుదల చేస్తున్న కలెక్టర్,డీఎంహెచ్‌వో

మంచిర్యాల కలెక్టరేట్, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్, డీఎంహెచ్‌వో హరీష్‌రాజ్‌లతో కలిసి కార్యక్రమం పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 10న జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవాన్ని జరుపుకుటున్నామని, ఇందులో భాగంగా 1 నుంచి 19 సంవత్సరాల పిల్లలకు నులి పురుగుల నిర్మూలన కోసం ఆల్బెండజోల్ మాత్రలు ఇస్తామన్నారు. పిల్లలకు తప్పనిసరిగా మాత్రలను వేయించాలన్నారు. ఈ నెల 10న తప్పిపోయిన పిల్లలకు ఈ నెల 17న మాత్రలను వేస్తామన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారులు అనిత, ప్రసాద్, సుధాకర్‌నాయక్, జిల్లా సంక్షేమాధికారి రౌఫ్‌ఖాన్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అనుమతి లేని పాఠశాలపై చర్యలు తీసుకోవాలి



జిల్లా ఇన్‌చార్జి విద్యాధికారికి వినతి పత్రం అందజేస్తున్న విద్యార్థి జేఏసీ నాయకులు

మంచిర్యాల క్రైం, ఫిబ్రవరి 3(ఆంధ్రజ్యోతి) : మంచిర్యాల పట్టణం లక్ష్మీనగర్‌లో నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేకుండా కిడ్డి ఎలిమెంటరీ పాఠశాల పేరుతో అడ్మిషన్లు తీసుకుంటున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘం నాయకులు సోమవారం జిల్లా ఇన్‌చార్జి విద్యాశాఖ అధికారి లలితకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిల్డింగ్ పనులు పూర్తి కాకుండా, పాఠశాలకు అనుమతులు లేకుండా రంగు, హంగులతో ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి విద్యార్థి తల్లిదండ్రులను మోసం చేస్తూ రాయితీల పేరుతో మభ్యపెట్టి అడ్మిషన్లు పొందుతున్నారన్నారు. ఆ పాఠశాలపై చట్టపర చర్యలు తీసుకోవాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో బచ్చలి ప్రవణ్, సల్మాన్ పాషా, జుమ్మిడి గోపాల్, జాగిరి రాజేష్, పూరేల్ల నితీష్, పాల్గొన్నారు.

రేపు జిల్లా కేంద్రంలో నిరసనలు

మంచిర్యాల కలెక్టరేట్, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి) : కేంద్రంలోని బీజేప ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 5న జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఏఐటీయూసీ జిల్లాప్రధాన కార్యదర్శి మేకల దాసు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి రంజిత్ కుమార్, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్రం బడ్జెట్‌లో కార్మికులు, రైతులకు నిరాశ మిగిల్చిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కలీందర్‌కాన్, పౌలు,రాయమల్లు, సాయి తేజ, సురేందర్ పాల్గొన్నారు.

కేంద్రం తెలంగాణపై వివక్ష మానుకోవాలి

- డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ



రోడ్డుపై బైఠాయించిన డీసీసీ అధ్యక్షురాలు సురేఖ, కాంగ్రెస్ నాయకులు

మంచిర్యాల క్రైం, ఫిబ్రవరి 3(ఆంధ్రజ్యోతి) : బీజేపీ ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణపై వివక్షతను మానుకోవాలని డీసీసీ జిల్లా అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ అన్నారు. సోమవారం కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణపై వివక్షకు నిరసనగా టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ ఇచ్చిన పిలుపు మేరకు జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం బడ్జెట్‌లో వివక్షను చూపిందన్నారు. డిల్లీలో ఎన్నికల సందర్భంగా 12 లక్షల వరకు ఆదాయ పన్ను రాయితీ ఇవ్వడాన్ని తప్పు పట్టారు. బిహార్‌లో ఎలక్షన్‌లు ఉన్నందుననే ఎక్కువ బడ్జెట్‌ను కేటాయించిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బీజేపీ మిత్రపక్షం కాబట్టే అధిక బడ్జెట్‌ను కేటాయించిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు తూముల నరేష్, నాయకులు చిట్ల సత్యనారాయణ, పూదరి తిరుపతి, ఉప్పలయ్య, రవి, ఆరిఫ్, పాల్గొన్నారు.

చెన్నూరు : కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణపై వివక్షకు నిరసనగా కాంగ్రెస్ నాయకులు సోమవారం చెన్నూరులోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రధాని నరేంద్రమోదీ, ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్‌ల దిష్టిబొమ్మ దహనం చేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గజ్జెల అంకాగౌడ్ మాట్లాడారు. కోటపల్లి, చెన్నూరు మడలాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మందమర్రి టౌన్ : స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. అంతకు ముందు వారు ర్యాలీగా అంబేద్కర్ విగ్రహం వరకు తరలి వచ్చారు. పట్టణ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్‌తో పాటు సీనియర్ నాయకులు సొత్కు సుదర్శన్ మాట్లాడారు. లక్ష్మణ్, పైడిమల్ల నర్సింగ్, మంద తిరుమల్, రాయబారపు కిరణ్ పాల్గొన్నారు.

తాండూర్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు మరోసారి తీరని అన్యాయం జరిగిందని రాష్ట్ర రైతు సంఘం కార్యవర్గ సభ్యుడు కొండు బానేష్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ ప్రజా వ్యతిరేకమైందని, రైతులు, వ్యవసాయ, ఉపాధి కార్మికులకు అన్యాయం జరిగిందన్నారు.

జైపూర్ : మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు చల్ల విశ్వంభర్‌రెడ్డి, లక్ష్మణ్, అంబాల రవీందర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వెంకటేశం, గోనె నర్సయ్య పాల్గొన్నారు.

తెలంగాణ మలిదశ ఉద్యమకారులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

- ఎమ్మెల్సీ కోదండరాం

కాసిపేట, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర సాధన కోసం మలిదశ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఉద్యమ కారు నికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్సీ తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కోదండరాం అన్నారు. సోమవారం కాగజ్‌నగర్‌లో మృతిచెందిన తెలంగాణ ఉద్యమకారుడు ఇస్తారి కుటుంబాన్ని పరామర్శించి తిరుగు ప్రయాణంలో సోమ గూడెంలో విలేకరులతో మాట్లాడారు. తెలం గాణ ఉద్యమంలో అన్ని జేఏసీలు సమర్థవం తంగా పనిచేసి రాష్ట్ర సాధనలో క్రియాశీలక పాత్ర పోషించాయన్నారు. పోలీసుల లాఠీ దెబ్బ లు ఎదుర్కొని నిలిచిన ఉద్య మకారులను ప్రభుత్వం గుర్తించి అన్ని విధాలుగా ఆదుకునేందుకు తన వంతు కృషి చేస్తాన న్నారు. ఇంటి స్థలాలు, పెన్షన్‌లు ఇచ్చేలా ప్రభు త్వానికి విన్నవిస్తానని తెలిపారు. అనంతరం సోమగూడెం జేఏసీ నాయకులు కోదండరాం ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు దుర్గం గోపాల్, గోనెల శ్రీనివాస్, కొమ్ముల బాపు, సిలోజు మురళీ, సాపాట్ శంకర్, ఆత్రం సంజీవ్, సత్ర భీంరావు, రాజయ్య, దుర్గం పోశం, కొయ్యడ శ్రీనివాస్, కృష్ణ, రాజ్‌కుమార్, చంద్రమౌళి, సంద్ర భూమ న్న, సిరాజ్‌ఖాన్, భాగ్యలక్ష్మీ, లక్ష్మీ, మల్లేష్, చిన్నభీమయ్య పాల్గొన్నారు.

కమిషనర్‌ను కలిసి..సన్మానించి..!

మందమర్రి టౌన్, ఫిబ్రవరి 3(ఆంధ్రజ్యోతి) : మందమర్రి మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన రాజలింగును సోమవారం మందిగ హక్కుల దండోరా నాయకులు రేగుంట సునీల్ మాదిగ సన్మానించారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలతో మమేకమై పట్టణ అభివృద్ధికి కృషి చేసే కమిషనర్‌ను నియమించిన చెన్నూరు ఎమ్మెల్యేకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికే అన్ని వర్గాల వారు మున్సిపల్ అభివృద్ధితో పాటు సుందరీకరణ వేగవంతం అవుతుందని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఇంచార్జి బొల్లి బాపు, నాయకులు అట్కపురం సమ్మయ్య, బండి సారయ్య, రాజలింగు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

మంచిర్యాల కలెక్టరేట్, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి) : ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను అధికారులు సమన్వయంతో పరిష్కరించాలని కలెక్టర్ కుమార్‌దీపక్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూరు, చాకెపల్లి, గోపాల్‌వాడ, గంగారం తదితర ప్రాంతాల నుంచి ప్రజలు దరఖాస్తులు అందించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్

పారిశుధ్య పనులను వేగవంతం చేయాలి



వేలాలలో జాతర ఏర్పాట్ల పనులను పరిశీలిస్తున్న అధికారులు

జైపూర్, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి) : వేలాల జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పారిశుధ్యపనులను వేగవంతం చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ విద్యాసాగర్, ఎంపీవో శ్రీపతి బాపురావులు పేర్కొన్నారు. సోమవారం వేలాల గ్రామాన్ని సందర్శించి మల్లికార్జునస్వామి జాతరకు సంబంధించిన ఏర్పాట్లతో గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. గ్రామంలో ప్లాస్టిక్ కవర్లు, ఇతర వ్యర్థాలు లేకుండా చూడాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. పంచాయతీ రికార్డులను అప్‌డేట్ చేయాలని, నీటి సౌకర్యం, తదితర పనులను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జాతర కమిటీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి రాకేష్ పాల్గొన్నారు.

కార్పొరేట్, రియల్టర్లకు డిపాజిట్ దక్కకూడదు

- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి

సుభాష్‌నగర్, ఫిబ్రవరి 3(ఆంధ్రజ్యోతి): కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి కార్పొరేట్ సంస్థలకు చెందిన వ్యక్తులు, రియల్‌ఎస్టేట్ చేస్తున్న మిత్రులు పోటీ చేస్తున్నారని, వారికి డిపాజిట్ దక్కకూడదని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి అన్నారు. సోమ వారం ఆయన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులుగా పనిచేసిన వారికే ఉపాధ్యాయులు, విద్యారంగ సమస్యలు తెలుస్తాయన్నా రు. తాను 30ఏళ్ల పాటు ఉపాధ్యా యుడిగా, మండల విద్యాధికారిగా, జిల్లా నోడల్ అధికారిగా పనిచేశానని చెప్పారు. ఆరు సంవత్సరాల ఎమ్మెల్సీగా అనుభవం కలిగి ఉన్నానని తెలిపారు. మండలస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ఉద్యమాలల్లో పాల్గొన్న వ్యక్తిగా తనకు ఉపాధ్యాయుల సమస్యలు, విద్యారంగ సమస్యలు పూర్తిస్థాయిలో తెలుసునని అన్నారు. అందుకనే వారిని డిపాజిట్ లేకుండా ఓడించాల్సి అవసరం ఉందన్నారు. మరోసారి ఉపాధ్యయ అధ్యాపకుల ఆశీస్సులు అందించాలని కోరారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు నామినేషన్లు షురూ

- తొలిరోజు పట్టభద్రుల స్థానానికి ఆరు నామినేషన్లు
- ఉపాధ్యాయ స్థానానికి మూడు నామినేషన్లు



కరీంనగర్ కలెక్టరేట్ వద్ద పోలీసుల బందోబస్తు

కరీంనగర్, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ స్థానాలకు నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. సోమవారం ఈ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ కాగానే పట్టభద్రుల స్థానానికి ఆరుగురు అభ్యర్థులు ఎనిమిది సెట్ల నామినేషన్లు, ఉపాధ్యాయుల స్థానానికి ముగ్గురు అభ్యర్థులు ఐదు నామినేషన్లు వేశారు. వీరిలో ఇద్దరు అభ్యర్థులు పట్టభద్రుల, ఉపాధ్యాయుల స్థానాలు రెండింటికి నామినేషన్ వేశారు. పట్టభద్రుల స్థానంలో సిలివేరి శ్రీకాంత్ (జమ్మికుంట), గవ్వల లక్ష్మి (దేవునిగూడెం), చాలిక చంద్రశేఖర్ (హైదరాబాద్), మంచికట్ల ఆశమ్మ (ఆదిలాబాద్), కంటె సాయన్న (మేడ్చల్), దూడ మహిపాల్ (ధర్మపురి) నామినేషన్లు వేశారు. ఉపాధ్యాయుల స్థానానికి సిలివేరి శ్రీకాంత్, చాలిక చంద్రశేఖర్, కూర రఘోత్తంరెడ్డి (గోనెపల్లి) నామినేషన్లు వేశారు. సిలివేరి శ్రీకాంత్, చాలిక చంద్రశేఖర్ అటు పట్టభద్రుల స్థానానికి, ఇటు ఉపాధ్యాయుల స్థానానికి నామినే షన్లను దాఖలు చేశారు. కరీంనగర్ కలెక్టర్, ఎమ్మెల్సీ ఎన్నికల అధికారి పమేలా సత్పతి ఈ నామినేషన్లను స్వీకరించారు.

● 10 వరకు నామినేషన్ల స్వీకరణ

ఎమ్మెల్సీ ఎన్నికల అధికారి పమేలా సత్పతి మాట్లాడుతూ ఈ రెండు ఎమ్మెల్సీ స్థానాలకు తాను రిటర్నింగ్ ఆఫీసర్‌గా వ్యవహరిస్తున్నానని, ఈనెల 10వతేదీ వరకు నామినేషన్లను స్వీకరిస్తామని తెలిపారు. 8,9 తేదీల్లో ప్రభుత్వ సెలవులు ఉండడంతో నామినేషన్ల స్వీకరణ ఉండదని, మిగతా పని దినాల్లో ప్రతిరోజూ ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్లను స్వీకరిస్తామని ఆమె తెలిపారు. ఈనెల 11న నామినేషన్ల పరిశీలన, 13న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందన్నారు. 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తామన్నారు. మార్చి 3న ఓట్లలెక్కింపు చేపట్టి పూర్తికాగానే ఫలితాలు ప్రకటిస్తామని చెప్పారు. నామినేషన్ల సందర్భంగా అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సందేహాలను నివృత్తి చేసేందుకు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశామని వివరించారు. అభ్యర్థులు ఎన్నికల సందర్భంగా ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలని, ర్యాలీలు, సభలు, సమావేశాలకు ముందస్తు అనుమతి తీసుకోవాలని ఆమె సూచించారు.